జాతీయ దిన పత్రిక

# తొలివెలుగు

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/



విలేకరులు కావలెను
తొలివెలుగు జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..
www.epaper.tholivelugu.com
Contacts
తెలంగాణ
94911 34365
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.



హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 172 8-7-2026 వెల: రూ.2/- పేజీలు: 06




## భారీ వర్షాలకు కూలిన మట్టిదిబ్బ

### కేరళలో ముగ్గురి మృతి?

### ఆరుగురికి గాయాలు

### హెచ్చరించినా పట్టించుకోలేదు: కేరళ సీఎం

### మట్టి దిబ్బ ధాటికి కొట్టుకుపోయిన లారీ



## ఎస్ఎస్‌బీకి 'సిటీ గన్'

**ఉగ్రం యూ--51 పేరుతోఅసాల్ట్ రైఫిల్.. హైదరాబాద్‌కుచెందిన ద్విపా డిఫెన్స్ ఇండియా సంస్థ రూపకల్పన**

**వారంలో సశస్త్ర సీమా బల్‌కు 200 ఆయుధాలు**

హైదరాబాద్: రాజధాని నగరంలోని జూబ్లీహిల్స్‌కు చెందిన ద్విపా డిఫెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన 'ఉగ్రం యూ--51' అనే అసాల్ట్ రైఫిల్.. సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) నుంచి భారీ ఆర్డర్ దక్కించుకుంది. ఇప్పటికే వివిధ కేంద్ర సాయుధ బలగాలకు వివిధ రకాల తుపాకుల్ని సరఫరా చేసిన ద్విపా సంస్థ ఇప్పుడు ఎస్ఎస్‌బీకి 200 యూ--51లు సరఫరా చేయనుంది.

## ఏడాది రాయలసీమకు ఎల్‌నినో దెబ్బ...

- ఏపీపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం.. 11 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు
- ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో భారీగా వర్షపాతం లోటు
- వర్షాభావ పరిస్థితులపై హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష
- ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశం
- విపత్తుల వల్ల ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచన



ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. దీని కారణంగా రాష్ట్రంలోని 11 జిల్లాల్లో, ముఖ్యంగా రాయలసీమలో, సాధారణం నుంచి తీవ్రస్థాయిలో వర్షపాతం లోటు నమోదైందని అధికారులు తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ప్రధాన కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి

## మియాపూర్ లో దారుణం..

## భర్తను హత్య చేసి పూడ్చిపెట్టిన భార్య!

- అక్రమ సంబంధం కోసం భర్త హత్య
- మిస్సింగ్ కేసు వెనుక షాకింగ్ ట్విస్ట్
- మహారాష్ట్రలో వెలికితీసిన మృతదేహం





## టీచర్లు ఎవరూ ఆందోళన చెందొద్దు

2లో

- పార్లమెంటులో చట్ట సవరణకు పోరాడుదాం
- తనను కలిసిన ఉపాధ్యాయ సంఘాల నేతలకు వైఎస్ జగన్ భరోసా
- వైఎస్సార్‌సీపీ ఎంపీలతో కలిసి కేంద్ర మంత్రిని కలవాలని సూచన
- పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలతో మమేకం

## ఇండోనేసియా చేతికి బ్రహ్మోస్!

- సూపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని విక్రయించేందుకు అంగీకరించిన భారత సర్కార్
- అస్త్ర క్షిపణుల సరఫరాకూ ఓకే ఈస్ట్ జావాలో ఐఐఎం-- బెంగళూరు శాఖ ఏర్పాటు
- ఈవీఎంల సరఫరాకు అంగీకారం ఇదో సువర్ణాధ్యాయం: మోదీ

2లో





## డిజిటల్ గవర్నెన్స్ తో ముందుకు

**క్షేత్రస్థాయి అధ్యయనానికి కమిటీ వంద రోజుల్లో కొలిక్కి తీసుకురావాలి : సీఎం రేవంత్ రెడ్డి**

పరిపాలనలో మరింత పారదర్శకతకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ..

### ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన 11 ప్రాజెక్టులు ఇవే!

- ఏపీకి రూ.9,076 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- మొత్తం 11 ప్రాజెక్టుల ద్వారా 10,531 మందికి ఉద్యోగాలు
- రైతు కుటుంబాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న సీఎం
- పర్యాటక రంగం అభివృద్ధికి 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు
- ఇథనాల్, సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన 19వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.9,076.11 కోట్ల విలువైన 11 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సుమారు 10,531 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కలగనున్నాయి.



## మియాపూర్ లో దారుణం.. భర్తను హత్య చేసి పూడ్చిపెట్టిన భార్య.!

హైదరాబాద్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత కిరాతకమైన ఉదంతం వెలుగుచూసింది. పరాయి పురుషుడితో ఉన్న అక్రమ సంబంధానికి అడ్డంగా ఉన్నాడనే నెపంతో ఒక భార్య, తన ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసి శవాన్ని పూడ్చిపెట్టింది. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు నటిస్తూ.. తన భర్త కనిపించడం లేదంటూ గతేడాది నవంబర్‌లో పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు అప్పట్లో మిస్సింగ్ కేసుగా దర్యాప్తు ప్రారంభించారు. అయితే పోలీసుల లోతైన దర్యాప్తులో భాగంగా సదరు మహిళ కాల్ డేటా రికార్డులను ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించగా అసలు నిజం బయటపడింది. భార్యే తన ప్రియుడితో కలిసి భర్తను అంతమొందించిందని, అనంతరం ఆధారాలు దొరక్కుండా శవాన్ని వాహనంలో మహారాష్ట్ర సరిహద్దుల (బార్డర్) వరకు తరలించి అక్కడ గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘాతుకానికి సంబంధించి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, తాజాగా మహారాష్ట్రలోని స్థానిక పోలీసుల సహాయంతో నిందితుడు చూపించిన ప్రాంతంలో మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## టీచర్లు ఎవరూ ఆందోళన చెందొద్దు

కడప: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి మినహాయింపు ఇచ్చేలా పార్లమెంట్‌లో చట్ట సవరణకు కృషి చేస్తామని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పార్టీ తరఫున సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ కూడా వేసి న్యాయ పోరాటం చేద్దామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అపాయింట్‌మెంట్ తీసుకుంటారని, వైఎస్సార్‌సీపీ ఎంపీలతోపాటు టీచర్ల ప్రతినిధుల బృందం కూడా వెళ్లి పరిస్థితి వివరించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, టీచర్లకు అండగా నిలుస్తామని ధైర్యం చెప్పారు. మంగళవారం పులివెందుల క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన వైఎస్ జగన్‌ను ఎస్టీయూ, యూటీఎఫ్, ఏపీటీఎఫ్ (257), వైఎస్సార్‌టీఏ, అప్టా, ఏపీటీఎఫ్ (1938), పీఈటీ అసోషియేషన్ తదితర సంఘాలతో కూడిన ఫ్యాక్టో (ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్) నాయకులు సంగమేశ్వరరెడ్డి, దాదాపీర్, శ్యామసుందరరెడ్డి, సింగారెడ్డి అమరనాథరెడ్డి, సీకే వెంకటనాథరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, అబ్దుల్లా, రామాంజనేయులు, శ్రీనివాసులరెడ్డి, శ్యాములాదేవి, నిహారిక, విక్టర్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం నియామకమై ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రస్తుతం టెట్ పరీక్ష తప్పనిసరి చేయడం ఉపాధ్యాయులను అభద్రతా భావానికి గురి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2010లో విద్యా హక్కు చట్టం తీసుకొచి?చ.. డీఎస్సీ పరీక్ష రాసి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు సైతం టెట్ పాస్ కావాలని చెప్పిందన్నారు. ఇప్పుడు కొత్తగా ఉద్యోగంలో చేరే టీచర్లకు టెట్ తప్పనిసరి చేయడంపై ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే పాత వారికి కూడా టెట్ తప్పనిసరి చేయడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, చట్ట సవరణ చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని చెప్పారు. టెట్ తప్పనిసరి చేయడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్ కూడా చేయలేదని వైఎస్ జగన్‌కు వివరించారు.విద్యా హక్కు చట్టంలోని 23వ సెక్షన్‌లో సబ్ సెక్షన్ వన్ సవరించేలా పార్లమెంటులో చట్ట సవరణ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరారు. తద్వారా ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు లభించేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు ఒకవైపు బోధన బాధ్యతలు ఉండగా, మరో వైపు టెట్‌కు ప్రిపరేషన్ కష్టసాధ్యంగా మారిందన్నారు. పైగా బోధించే సబ్జెక్టులు కాకుండా ఇతర సబ్జెక్టుల్లో కూడా పరీక్ష రాయాల్సి రావడం సహేతుకం కాదని, ఇందుకు విద్యా హక్కు చట్ట సవరణే సరైన పరిష్కారమని వివరించారు. వారి వినతిపై వైఎస్ జగన్ స్పందిస్తూ.. వైఎస్సార్‌సీపీ ఎంపీలతోపాటు టీచర్ల ప్రతినిధుల బృందం ఢిల్లీకి వెళ్లి పరిస్థితి వివరించాలని సూచించారు. ఎంపీ అవినాష్‌రెడ్డి ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రితో మాట్లాడి అపాయింట్‌మెంట్ తీసుకుంటారని చెప్పారు. వైఎస్ జగన్ పులివెందుల ప్రజలతో మమేకమయ్యారు. భాకరాపురంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచి?చన అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, బాధితులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కూటమి పాలనలో పేదలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేశారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని, కొత్త పింఛన్లు మంజూరు కావడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి సమస్యల్ని ఓపికతో విన్న జగన్.. పేదలు, విద్యార్థులు, వృద్ధులు, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాల్సిందేనని అన్నారు. ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## కడియంపై కొండా సురేఖ ఫిర్యాదు..

స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న నన్ను , నా కార్యాలయాన్ని పూర్తిగా విస్మరించి, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కడియం శ్రీహరి కమిషనర్ ఆఫీస్‌లో అధికారిక సమీక్షా సమావేశం నిర్వహించారని ఆమె ఫిర్యాదు చేశారు. మాస్టర్ ప్లాన్లు, శాఖాపరమైన నివేదికలపై ఆదేశాలు జారీ చేయడం మంత్రి పరిధిలోని అంశమని, అలాంటప్పుడు ఒక ఎమ్మెల్యే దేవాదాయ శాఖ అధికారులను పిలిచి ఎలా ఆదేశిస్తారని సురేఖ ప్రశ్నించారు. కడియం శ్రీహరి చర్య ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అనుచిత సంప్రదాయానికి నాంది అని, ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదని, ఒక శాఖా మంత్రి అధికారాలను బహిరంగంగా ప్రశ్నించే కుట్ర అని ఆమె లేఖలో మండిపడ్డారు.

గతంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలను రెచ్చగొట్టి తనపై కడియం శ్రీహరి దుష్ప్రచారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. ఇప్పుడు కూడా ఉద్దేశపూర్వకంగానే తన్ను నిర్లక్ష్యం చేస్తూ ఆయన తీసుకుంటున్న ఇలాంటి చర్యల వల్ల దేవాదాయ శాఖ అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయం నెలకొందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రభుత్వ నిబంధనలను, మంత్రి అధికారాలను అతిక్రమించిన కడియం శ్రీహరిపై పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొండా సురేఖ తన లేఖలో కోరారు.

# ఇండోనేసియా చేతికి బ్రహ్మోస్!

జకార్తా: భారత అమ్ముల పొదిలోని అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణి బ్రహ్మోస్ ఇకపై మిత్రదేశం ఇండోనేసియా సైనిక పాటవాన్ని సైతం ద్విగుణీకృతంచేయనుంది. ఇరుదేశాల రక్షణ బంధాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణులను ఇండోనేసియాకు సరఫరాచేసేందుకు భారత్ మంగళవారం సమ్మతి తెలుపుతూ ఒప్పందం కుదుర్చుకుంది. గగనతలం నుంచి ప్రయోగించి గగనతల లక్ష్యాలను ఛేదించే అస్త్ర క్షిపణిని సైతం ఇండోనేసియాకు సరఫరాచేయనున్నారు. ఇండోనేసియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోదీ మంగళవారం ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియంతోతో విస్తృతస్థాయిలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉక్కు సరఫరా మొదలు, సముద్రప్రాంత భద్రత, ఔషధాలు, విద్య, అంతరిక్ష పరిశోధన, ఆవిష్కరణలు, టెలీకమ్యూనికేషన్స్, ఆహార భద్రత, అత్యంత అరుదైన లోహాలు, భూఅయస్కాంతాల వంటి ప్రధాన రంగాల్లో 14 కీలక ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ద్వైపాక్షిక చర్చల తర్వాత సంయుక్త ప్రకటనలో మోదీ మాట్లాడారు. ఇకపై ఇరుదేశాల బంధంలో సువర్ణాధ్యాయం ఆరంభంకానుందని వ్యాఖ్యానించారు. బ్రహ్మోస్, అస్త్ర ఇలా రెండు రక్షణ రంగ కీలక ఉత్పత్తుల ఎగుమతికి సంబంధించి దాదాపు రూ.5,694 కోట్ల విలువైన ఒప్పందాలు ప్రధాని మోదీ సమక్షంలో కుదరడం ఇదే తొలిసారి కావడం విశేషం. పాక్ సైన్యాన్ని బెంబేలెత్తించిన బ్రహ్మోస్, అస్త్ర క్షిపణుల సత్తా చూశాక వీటి కొనుగోలుకు ఇండోనేసియా ఆసక్తి చూపడంతో వీటిని సరఫరాచేసేందుకు భారత్ తన సమ్మతి తెలిపింది. దక్షిణ చైనా సముద్రంపై చైనా తన భల్లూకం పట్టుబిగిస్తున్న నేపథ్యంలో ఆగ్నేయాసియాలో చైనా ఆధిపత్యానికి గండికొట్టేందుకు దాని సమీప దేశాల సైనికసామర్థ్యాలను భారత్ ఇనుమడింపజేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. అందుకే ఇండోనేసియాకు భారత్ తన బ్రహ్మోస్ వంటి కీలక ఆయుధాల సరఫరాకు ముందుకొచ్చింది. “ఇండో--పసిఫిక్‌లో భద్రతకు మా సమష్టి శక్తియుక్తులు ఎంతో అవసరం. ఆసియా దేశాలకు భారత్ సదా సముచిత స్థానం, గౌరవం ఇస్తుంది. హిందూసముద్రప్రాంతంలోని భారత ఇంటిగ్రేటెడ్ ఫ్యూజన్ సెంటర్‌లోకి ఇండోనేసియా లియేసన్ ఆఫీసర్‌ను ఇకపై పంపవచ్చు. ఇరుదేశాల మధ్య పరస్పర విశ్వాసం అనేది రక్షణ, భద్రత, సముద్రయానంలో సహకారాన్ని బలోపేతంచేస్తోంది. ఇకపై విపత్తు నిర్వహణ, పారిశ్రామికసహకారం సహా ఎన్నో రంగాల్లో మరింతగా సహకరించుకోబోతున్నాం. మలక్కా జలసంధి ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకమైన సబాంగ్ నౌకాశ్రయాన్ని ఇరుదేశాలు సంయుక్తంగా అభివృద్ధి చేయనున్నాయి”అని మోదీ ప్రకటించారు. ఈ పోర్ట్ భారత గ్రేట్ నికోబార్ పోర్ట్ ప్రాజెక్ట్‌కు కేవలం 100 మైళ్లదూరంలో ఉండటం గమనార్హం. “ఉక్కు, నికెల్, అరుదైన భూ అయస్కాంతాల ఉత్పత్తికి సంబంధించిన ఇండోనేసియా పరిశ్రమల్లో భారత్ పెట్టుబడుల వరద పారిస్తాం. నేటి ప్రపంచంలో ఉత్పత్తుల సరఫరా గొలుసు పటిష్టంగా ఉండటమనేది కీలకంగా తయారైంది. అందుకే ఇండోనేసియాలో అరుదైన మూలకాలు, స్టీల్ సరఫరా గొలుసు బలోపేతానికి కృషిచేస్తాం. దీనికితోడు ఇండోనేసియా చెల్లింపుల వ్యవస్థతో భారత్‌కు చెందిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) అనుసంధానమై అక్కడి పౌరులకు సేవలు అందిస్తాం. 2018లో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతిపొందిన ఇరుదేశాల బంధం ఇప్పుడు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. సహకార రంగంతోపాటు అభివృద్ధి, భద్రత, సాంకేతిక, సాంస్కృతిక, విద్యరంగాల్లోనూ సువర్ణాధ్యాయం మొదలుకాబోతోంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) బెంగళూరు శాఖను ఇండోనేసియాలోని ఈస్ట్ జావా ప్రావిన్స్‌లోని సింఘసారీ స్పెషల్ ఎకనమిక్ జోన్‌లో ఆరంభించబోతున్నాం”అని మోదీ తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఎన్నికల నిర్వహణలో భారత్ సాధించిన అపార అనుభవం ఇండోనేసియాకు అక్కరకురానుంది. ఎన్నికల నిర్వహణతోపాటు ఈవీఎంల ఎగుమతికి సంబంధించి ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

## ఎస్ఎస్‌బీకి ‘సిటీ గన్’

పుణెలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (డీఆర్‌డీఓ) అనుబంధ సంస్థ ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో (ఏఆర్‌డీఈ) కలిసి యూ--51ను డిజైన్ చేసింది. ఉగ్రం యూ--51 పేరుతోఅసాల్ట్ రైఫిల్.. హైదరాబాద్‌కుచెందిన ద్వీపా డిఫెన్స్ ఇండియా సంస్థ రూపకల్పన వారంలో సశస్త్ర సీమా బల్‌కు 200 ఆయుధాలు ద్వీపా సంస్థ సిద్దిపేట జిల్లాలో 13 ఎకరాల్లో విస్తరించి ఉన్న తన సొంత యూనిట్‌లో రెండేళ్ల నుంచి వీటిని తయారు చేస్తోంది. ఈ సంస్థ తయారు చేసిన ఆయుధాలు సైన్యం, కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు డిమాండింగ్ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి. ఇప్పటికే నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ), ఇండో--టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ), సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్)కు ఈ అసాల్ట్ రైఫిల్స్‌ను సరఫరా చేస్తుండగా, మరో వారంలో ఎస్ఎస్‌బీకి అందించనుంది. గ్యాస్ ఆపరేటెడ్, రొటేటింగ్ బోల్ట్ వ్యవస్థతో పనిచేసే అసాల్డ్ రైఫిల్ బరువు 4 కిలోల కంటే తక్కువే. అన్ని భౌగోళిక, వాతారణ పరిస్థితుల్లో సమర్థమంతంగా ఇది పని చేస్తుంది. కాగా, యూ--45 అసాల్ట్ రైఫిల్, ఏకే47తో సమానంగా పని చేసే యూ--39 రైఫిల్‌తోపాటు యూ--51 ఆధారిత ఆయుధీకరించిన యాంటీ డ్రోన్ వ్యవస్థనూ ఈ సంస్థ రూపొందించింది.

## ఏడాది రాయలసీమకు ఎల్‌నినో దెబ్బ...

వంగలపూడి అనిత ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నైరుతి రుతుపవనాల పనితీరు, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించారు. ఎల్‌నినో కారణంగా రాయలసీమ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమావేశంలో గుర్తించారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి, అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో తీవ్ర వర్షాభావం ఉండగా.. కర్నూలు, నంద్యాల, చిత్తూరు, కడప, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో సాధారణ లోటు నమోదైనట్లు అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో కరవు పీడిత మండలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి అనిత అధికారులను ఆదేశించారు. మరోవైపు, విపత్తుల కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని, పోలీస్, అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్, ఏపీఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని మంత్రి అనిత దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ గవర్నెన్స్ తో ముందుకు

ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ తో సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ఇందుకు వివిధ విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకు రావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిలైజ్ చేయాలన్నారు. నిరంతరం మానీటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, వీజ=ఎ=ఐ వైస్ చైర్మన్ శాంతి కుమారి, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళికా విభాగం కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ..

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రైతు కుటుంబాలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పారిశ్రామికీకరణ జరగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో ఇథనాల్‌కు డిమాండ్ పెరగనున్న నేపథ్యంలో, ఆ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాలన్నారు. దీనివల్ల మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఇథనాల్, మీథేన్, ఏవియేషన్ ఫ్యూయల్‌కు సంబంధించి ఒక ప్రత్యేక పాలసీని రూపొందించాలని ఆదేశించారు. పర్యాటక రంగంలో ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 100 పర్యాటక ప్రాంతాల్లో ‘ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు’ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం, గండికోట, లంబసింగి వంటి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో సోలార్ సెల్స్ తయారీలో ఏపీని అగ్రగామిగా నిలపాలని, పెండింగ్‌లో ఉన్న 38 ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిన మట్టిదిబ్బ

తిరువనంతపురం: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కేరళలోని వయనాడ్‌లో భారీ విపత్తుకు కారణమైంది. కోజికోడ్ -- వయనాడ్ జిల్లాలను కలుపుతూ నిర్మించ తలపెట్టిన భారీ జంట సొరంగ మార్గం కోసం తవి?వన మట్టి వర్షం కారణంగా అకస్మాత్తుగా జారిపోవడంతో ముగ్గురు మరణించగా పదిమంది గాయపడ్డారు. మరో ఐదుగురు గల్లంతయ్యారు. వయనాడ్ జిల్లాలోని కల్లడి ప్రాంతంలోని మేప్పడి గ్రామం వద్ద నిర్మాణమవుతున్న మీనాక్షి వంతెన వద్ద మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కుప్పగా పోసిన మట్టిని తొలగించాలని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ సొరంగం నిర్మిస్తున్న కాంట్రాక్టర్లను చాలాకాలం క్రితమే హెచ్చరించినా పట్టించుకోక పోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని కేరళ ముఖ్యమంత్రి వి.డి.సతీశన్ వ్యాఖ్యానించారు. “ఇదో దురదృష్టకర సంఘటన. సహాయక చర్యలు చేపట్టాము”అని తెలిపారు. వాతావరణ హెచ్చరికలు జారీ చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందనడం సరికాదని సకాలంలో మట్టి తొలగించకపోవడం కారణమని వివరించారు. ప్రమాద దృశ్యాలతో కూడిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది... ప్రత్యక్ష సాక్షులు చెప్పినదాని ప్రకారం... బ్యారికేడ్లన్నింటినీ తోసేసుకుని మట్టిదిబ్బ అకస్మాత్తుగా కుప్పకూలి పోయింది. ఈ ధాటికి ఒక ట్యాంకర్ లారీ కొట్టుకుపోయింది. అదే సమయంలో ఇంకో ప్రైవేట్ బస్సు నదిలో పడిపోయింది. పాదచారులైతే ప్రాణాలు దక్కించుకునేందుకు పారిపోతూ కనిపించారు. కొందరు మట్టిలో కూరుకుపోగా... మరికొందరు ఇరుగుపొరుగు సాయంతో బయటపడ్డారు. స్నిఫర్ డాగ్‌ల సాయంతో మట్టిలో కూరుకుపోయిన వారిని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఆకస్మిక వరదలు సంభవించాయి. మంగళవారం ఉదయం కొండ ప్రాంతాల నుంచి ప్రవేశించిన వరదతో థాత్రి పట్టణంలో పలు దుకాణాలు, ఇళ్లు, వాహనాలకు నష్టం వాటిల్లింది. భారీగా దొర్లి పడ్డ రాళ్లు, కొట్టుకువచ్చిన మట్టి, వేళ్లతో సహా పెకిలించుకువచ్చిన చెట్లు పట్టణంలో ఎక్కడ చూసినా మేట వేశాయి. థాత్రి పట్టణంలో దోడా--కిబ?తవార్ రహదారి మూసుకుపోయింది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన వాహనాలు పెద్ద సంఖ్యలో మట్టి, బురదలో కూరుకుపోయాయి. మట్టిదోడా, కిష్త్వార్ జిల్లాల్లో రెండు రోజుల వ్యవధిలో ఇలా మూడు చోట్ల మెరుపు వరదలు సంభవించాయి. వయనాడ్‌లో జరిగిన ప్రమాదం నుంచి దంపతులిద్దరు భలే తప్పించుకున్నారు. మట్టిదిబ్బ కూలే క్రమంలో కట్టలు తెంచుకుని అడ్డంకులను దాటుకుని బురద శరవేగంగా దూసుకొస్తుంటే.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పలువురు పరుగురు పెట్టడం వీడియోలో కనిపించింది. అందరి ప్రాణాలు ఆ మట్టిలోనే కలిసిపోతాయని అందరూ అనుకున్నారు. బురద మనుషులతోపాటు ట్యాంకర్ వంటి భారీ వాహనాలను కూడా తనతో ఈడ్చుకెళ్లింది. ట్యాంకర్ కాస్తా బ్రిడ్జికి ఆవల నిలిపిన జీప్‌ను గుద్దుకోవడమూ కనిపించింది. ఆ దంపతులు కూడా కొట్టుకుపోయారని అందరూ అనుకున్నారు కానీ సెకన్ల తరువాత ఇద్దరూ లారీకి, జీపుకు మధ్య నుంచి సురక్షితంగా బయటపడ్డారు. “నిర్మాణం జరిగే చోట బస్సు కోసం ఎదురు చూస్తున్నాం. అకస్మాత్తుగా మట్టి మావైపు దూసుకొస్తూ కనిపించింది. వంతెనకు అడ్డంగా పరుగెత్తాం. వెనుక నుంచి చుట్టేసిన మట్టి మమ్మల్ని దూరంగా తోసేసింది.



# ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ.. సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలి

**దోమలగూడలో రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**తొలివెలుగు, హైదరాబాద్ :** ప్రజలందరూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని సామాజిక కార్యకర్త రియా మౌర్య అన్నారు. దోమలగూడలో రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానికంగా మురికి కాలువలు ఎక్కువగా ఉండటం వల్ల దోమల బెడద తీవ్రంగా ఉందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఇళ్ల పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. స్వల్ప అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. రానున్న రోజుల్లో రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తామని రియా మౌర్య వెల్లడించారు.

# చేనేత సంఘం అభివృద్ధియే ధ్యేయం

- కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం
- కుంట్లగూడెం చైర్మన్ అభ్యర్థి వనం సుదర్శన్





**తొలివెలుగు, చౌటుప్పల్ :** కుంట్లగూడెం చేనేత సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన ధ్యేయమని ఆ సంఘ చైర్మన్ అభ్యర్థి వనం సుదర్శన్ అన్నారు. చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం చేనేత సహకార సంఘం ఎన్నికల నేపథ్యంలో సుదర్శన్ ప్యానెల్ అభ్యర్థులు మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. సుదర్శన్ ప్యానెల్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని చేనేత కార్మికులను కోరారు. ?ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి వనం సుదర్శన్ మాట్లాడుతూ.. పుట్టిన గడ్డపై మమకారంతోనే తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి చేనేత కార్మికుడికి చేతినిండా పని కల్పించడంతో పాటు జియోట్యాగ్ వర్తింపజేసేందుకు కృషి చేస్తానన్నారు. నూలు, రంగులు వంటి ముడిసరుకులను సబ్సిడీపై అందిస్తామని హామీ ఇచ్చారు. అవినీతికి తావులేకుండా నిజాయితీతో కూడిన పాలన అందిస్తూ, సంఘం తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థిగా వనం సుదర్శన్‌తో పాటు డైరెక్టర్లుగా గుండు గోవర్ధన్, గుండు భరత్ కుమార్, గుండు రాములు, తిరందాసు వేణు కుమార్, బాల విటల్, సీతా మధుసూదన్, గుండు లక్ష్మి, వనం వేణమ్మ బరిలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# పద్మవంశీ చేనేత సంఘం చైర్మన్‌గా శెట్టి ఉప్పలయ్య ఏకగ్రీవం

**- పాలకవర్గ ఎన్నిక పూర్తి.. ధ్రువీకరించిన ఎన్నికల అధికారి**



**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మండలం గౌరయపల్లి పద్మవంశీ చేనేత సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షుడిగా శెట్టి ఉప్పలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన సంఘ ఎన్నికల వివరాలను ఎన్నికల అధికారి శైలజ అధికారికంగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా ఎలగందుల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా భోగ ఉదయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా యెలగందుల ఉమా రుషి, ఉద్యమగ్రి నగేష్, సామల సిద్ధులు, వెంగాల్‌దాస్ నర్సింలు, కుందారపు అరుణ, చెరుపల్లి లావణ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారి వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శెట్టి ఉప్పలయ్య మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా శ్రమిస్తానని స్పష్టం చేశారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల పథకాలు, ప్రయోజనాలను చేకూర్చేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ముఖ్యంగా సబ్సిడీ పథకాలు, బ్యాంకు రుణ సౌకర్యాలు ప్రతి కార్మికునికి అందేలా చూస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు, సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి





- బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
- యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం

**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) అప్రమత్తంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మంగళవారం బీఎల్ఏలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు చేయించాల్సిన బాధ్యత ఏజెంట్లపై ఉందన్నారు. అదేవిధంగా అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణ వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఏజెంట్లకు సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరూరా ఎమ్మార్పీఎస్ పండుగ





- ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- పోరాటాల యోధుడు మందకృష్ణ: ఏర్పుల శ్రీనివాస్
- ఆయన పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం: కౌన్సిలర్ చక్రపాణి

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మంగళవారం మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో 4వ వార్డు కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏర్పుల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ఊపిరిగా ఆయన చేస్తున్న ఉద్యమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాముకుంట్ల బసవయ్య, పట్టణ అధ్యక్షుడు పోతగల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల లింగస్వామి, నాయకులు మచ్చ నరసింహ, శాపాక బిక్షపతి, కుక్క కుమార్, వంగూరు స్వామి, కొమ్ము లక్ష్మణ్, చెరుకు వెంకటేశం, పెద్దల ముత్యాలు, సుధాకర్, మూటపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# సాంద్రత పద్ధతితోనే పత్తిలో అధిక దిగుబడులు

- రైతులకు ఉచితంగా పత్తి విత్తనాల పంపిణీ
- జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) పద్మజ



**తొలివెలుగు, రాజాపేట:** రైతులు అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేసి నిలకడైన ప్రయోజనాలతో పాటు అధిక దిగుబడులు సాధించాలని యాదగిరిగుట్ట జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) పద్మజ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 'కపాస్ కాంతి మిషన్' కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి అందిన విత్తన సంచులను ఎకరానికి నాలుగు చొప్పున మొత్తం 300 సంచులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ.. అధిక సాంద్రత పద్ధతి ద్వారా పొలంలో మొక్కల సంఖ్య పెరిగి, పోషకాల నిర్వహణ సులువవుతుందన్నారు. నీటి వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు సమగ్ర తెగుళ్ల యాజమాన్యం, కలుపు నియంత్రణ శాస్త్రీయంగా సాధ్యమవుతుందని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించే సాంకేతిక సిఫార్సులను రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగ నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, సర్పంచ్ పులి రాజు ముదిరాజ్, నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, ఎర్రగుంట సునీల్, సింగారం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఉచిత విత్తనాలు అందించినందుకు పలువురు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరిస్తాం



**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ**

**ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ పార్టీల సర్పంచులు**

**తొలివెలుగు, చౌటుప్పల్:** గ్రామాల ప్రగతికి పార్టీలకతీతంగా నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో సహకరిస్తానని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ పార్టీల వివిధ గ్రామాల మాజీ సర్పంచులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి రాజకీయాలు అడ్డుకాకూడదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిధుల కేటాయింపు ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం నుంచి సుర్వి మల్లేష్ గౌడ్ (అంకిరెడ్డిగూడెం), గిరికంటి నిరంజన్ గౌడ్ (దండు మల్కాపురం), బక్కతట్ల రాధిక శ్రీశైలం (తూప్రాన్ పేట), శ్రీలత సుందర్ (పంతంగి), నందగిరి వెంకటేష్ (గుండ్లబాయి), బోయ మహేంద్ర మని శరత్ (కాట్రేవు), సమ్మిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి (జై కేసారం), తంగెళ్ల వెంకటేష్ (మందలగూడెం), అన్నాలకు నరేష్ (కుంట్లగూడెం), గుండెబోయిన శిరీష ఇస్తారీ యాదవ్ (పెద్దకొండూరు), టేకుల మంజుల (అల్లాపురం), ఎల్మా రామలింగేశ్వర్ రెడ్డి (కైతాపురం) పాల్గొన్నారు. అదేవిధంగా నారాయణపురం మండలం నుంచి సుర్వి సౌజన్య రాజు గౌడ్ (అల్లందేచెరువు), పాలెం వీరేశం గౌడ్ (కంకణాలగూడెం), చెరుకుపల్లి బీరయ్య (కొత్తగూడెం), ఉప్పల రమేష్ గౌడ్ (చిమిర్యాల), కురుమిద్ద వినోద శ్రీనివాస్ (కోతిలాపురం) తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..




# చేనేత సంఘం సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**- కాంగ్రెస్ మద్దతుదారుల ముమ్మర ప్రచారం - చైర్మన్ అభ్యర్థి భారత లవకుమార్**

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** చేనేత సహకార సంఘం ఎన్నికల్లో తన ప్యానల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే సంఘాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని చైర్మన్ అభ్యర్థి భారత లవకుమార్ స్పష్టం చేశారు. ఈనెల 10న జరగనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో అధ్యక్ష బరిలో ఉన్న లవకుమార్ మంగళవారం తన ప్యానల్ సభ్యులతో కలిసి స్థానిక మధ్యలమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. నకిలీ (డూప్లికేట్) పోచంపల్లి చీరల సమస్య వల్ల స్థానిక నేతన్నలు నష్టపోతున్నారని, ఈ అంశంపై జాతీయ స్థాయిలో పోరాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. చేనేత పరిశ్రమ మనుగడ కోసం, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ సభ్యులు సురపల్లి శ్రీనివాస్, కోడి బిక్షపతి, కర్నాటి ధనంజయ, సీత శ్రీశైలం, చిలువేరు గోవర్ధన్, సీత కృష్ణ, పాలాది జ్యోతి, మహేశ్వరం నాగమణి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, నాయకులు సీత పాండు, రుద్ర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల చేనేత సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**- నూతన చైర్మన్‌గా పొడుగు వెంకటేశం**

**- నియామక పత్రాలు అందజేసిన ఎన్నికల అధికారి శ్రీనివాస్**



**తొలివెలుగు, ఆత్మకూరు (ఎం):** మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ చేనేత సహకార సంఘం పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. సంఘ సభ్యుల సమక్షంలో మంగళవారం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 9 మంది డైరెక్టర్ల అభ్యర్థులకు ఎన్నికల అధికారి శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు ఆఫీస్ బేరర్లను ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పొడుగు వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా కందగట్ల వెంకటేశం, కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్, కోశాధికారిగా సాయిని పురుషోత్తం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గుర్రం మల్లేషం, వట్నాల వెంకటేష్, జంజీరాల సోమయ్య, ఏలూరి ధనలక్ష్మీ వెంకటేశ్వర్లు, రాపోలు శ్వేత వెంకటేష్‌లు ఎన్నికైనట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ.. ప్రతి చేనేత కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో చేరేలా శ్రమిస్తానన్నారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పాలకవర్గ సభ్యుల సహకారంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్, మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్, మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్, రాపోలు స్వామి, నాయకులు ఏలే నిర్మల, గుర్రం నారాయణ, సాయిని వెంకటేష్, ఏలే విశ్వనాథం, కందగట్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల ప్రగతికి కృషి చేయాలి

**- నూతన పాలకవర్గానికి డీసీఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్ సూచన**

**- టెర్రీకాటన్ చేనేత సంఘం పీఠం పెండెం వేణుకు..**

**తొలివెలుగు, రామన్నపేట:** చేనేత సహకార సంఘాల సమగ్ర అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు శ్రమించాలని డీసీఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్ కోరారు. రామన్నపేట పట్టణ టెర్రీకాటన్ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను జెల్లా వెంకటేష్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పని చేయాలని సూచించారు. సంఘం నూతన అధ్యక్షుడిగా పెండెం వేణు, ఉపాధ్యక్షుడిగా వనం నరసింహ, కార్యదర్శిగా దొంత నాగరాజు ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గంజి సువర్ణ, సూర్యపెల్లి లావణ్య, అప్పం సంతోష, పెండం భావనారుషి, బోడ యాదగిరి, వనం సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కే.సురేష్ వ్యవహరించి, ఎన్నికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# పాపిరెడ్డి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

**▫ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, కళ్లెం పాపిరెడ్డి విగ్రహాల ఆవిష్కరణ**

**▫ ఎకో డంప్ యార్డ్ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా: మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**



**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్ల ఆగడాలను ముందుండి ఎదుర్కొన్న ధైర్యశాలి, మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుడు కళ్లెం పాపిరెడ్డి అని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, మాజీ ఎమ్మెల్యే కళ్లెం పాపిరెడ్డి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పెరమాండ్ల మహాలక్ష్మి దానయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భూ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి సుఖేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మండలి చైర్మన్ మాట్లాడుతూ.. రెండో ప్రపంచ యుద్ధంలో జవానుగా పాల్గొన్న పాపిరెడ్డి, ఆ తర్వాత నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అలుపెరగని శ్రమ చేశారన్నారు. భూదానోద్యమ ప్రణీత వెదిరె రామచంద్రారెడ్డితో కలిసి ఈ ప్రాంతంలో పేదలకు భూ పంపిణీ చేయడంలో ఆయన చూపిన చొరవ, సేవా నిరతి అమోఘమని స్మరించుకున్నారు.

**డంప్ యార్డ్‌పై ముఖ్యమంత్రితో మాట్లాడుతా:**
రంగారెడ్డి జిల్లా బండరావిరాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన 'ఎకో డంప్ యార్డ్'పై స్థానిక ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని గుత్తా సుఖేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతం ఇప్పటికే మూసీ కాలుష్యంతో పాటు క్రషర్ల నుంచి వస్తున్న వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతోందని, ఈ విసయాన్ని సీఎంకు వివరించి తన వంతుగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కుటుంబ సభ్యులు కళ్లెం శేఖర్‌రెడ్డి, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, నాయకులు అంబరీష్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, పకీరు నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ బందారు లక్ష్మణ్, విగ్రహ దాతలు బందారపు సుమలత, నాయకులు కొంత శంకర్, మాజీ సర్పంచ్ అందెల హరీష్ యాదవ్, తోట శ్రీనివాస్, గుడిసె నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు





**- రామన్నపేటలో ఎమ్మార్పీఎస్ శ్రేణుల సంబరాలు**

**- వర్గీకరణ సాధించిన ధీరుడు: నోముల చిరంజీవి**

**తొలివెలుగు, రామన్నపేట:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం రామన్నపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం, ఎస్సీ వర్గీకరణ సాధనకై మందకృష్ణ మాదిగ 33 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. ఆయన పోరాట ఫలితమే నేడు వర్గీకరణ సాధనకు మార్గం సుగమమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, ఉత్తటూరు సర్పంచ్ ఈర్లపల్లి మల్లయ్య, కోళ్ల రామకృష్ణ, సురేందర్రావు, బొడ్డు శంకరయ్య, మేడి శంకరయ్య, నకరికంటి మొగులయ్య, కొమ్ము రామస్వామి, నోముల ప్రవీణ్, కొమ్ము యాదయ్య, గాదె ఐలయ్య, నోముల కృష్ణ, విష్ణు, మేడి ఆంజనేయులు, మేడి స్వామి, ముత్యాల లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల నరేష్, గాదె ప్రభాకర్, మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా చట్టం సవరణను ఉపసంహరించుకోవాలి

**- కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై వ్యకాస జిల్లా అధ్యక్షుడు పెంటయ్య డిమాండ్**

**- రామన్నపేటలో సీపీఎం-వ్యకాస ఆధ్వర్యంలో నిరసన**

**తొలివెలుగు, రామన్నపేట:** జాతీయ ఆహార భద్రతా చట్టానికి (ఎన్ఎఫ్ఎస్ఏ) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో సీపీఎం, వ్యకాస సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ.. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద ప్రస్తుతం ఉన్న కుటుంబ ప్రాతిపదిక అర్హతను తొలగించి, వ్యక్తిగత ప్రాతిపదికన మార్చేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కొత్త ప్రతిపాదన ప్రకారం ఒక్కో వ్యక్తికి 7 కిలోల చొప్పున గరిష్టంగా కుటుంబానికి 35 కిలోలకే పరిమితం చేయడం వల్ల పెద్ద కుటుంబాలకు ఎలాంటి అదనపు ప్రయోజనం ఉండదన్నారు. అదే సమయంలో, చిన్న కుటుంబాలు ప్రస్తుతం పొందుతున్న 35 కిలోల పూర్తి కోటాను నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను పెంచాల్సింది పోయి, పేదల నోళ్లు కొట్టేలా సవరణలు తేవడం విచారకరమన్నారు. కేంద్రం తన పద్ధతి మార్చుకోకపోతే పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, తొలుపునూరి శ్రీనివాస్, వ్యకాస మండల అధ్యక్షుడు మేడి ముకుంద, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, నాయకులు లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నాలా 'బఫర్ జోన్'లో కౌన్సిలర్ అక్రమ పర్వం!

- చౌటుప్పల్‌లో వివాదాస్పదంగా మారిన భవన నిర్మాణం
- అనుమతి జీ+1.. కడుతోంది జీ+2!
- గతంలో కూల్చేసినా మళ్లీ పనులు.. నిబంధనలు తుంగలో తొక్కిన కౌన్సిలర్
- అధికార గర్వంతోనే నాలా ఆక్రమణ?
- చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతి

**తొలివెలుగు, చౌటుప్పల్:** పట్టణంలోని సర్వే నెంబరు 176లో చేపడుతున్న ఓ భవన నిర్మాణం తీవ్ర వివాదాస్పదంగా మారింది. పట్టణం పైభాగం నుంచి మొండి కుంట, తాళ్లసింగారం చెరువుల్లోకి భారీగా వచ్చే వరద కాలువకు ఆనుకుని ఉన్న బఫర్ జోన్‌లో ఈ నిర్మాణం సాగుతుండటమే ఇందుకు కారణం. గతంలో నీటి పారుదల శాఖ డీఈ, ఆర్డీఓ స్వయంగా ఈ కాలువను పరిశీలించి ఇచ్చిన సూచనలతో పురపాలక అధికారులు అప్పట్లో ఈ నిర్మాణాన్ని కూల్చివేయించారు.

**జీ+1 అనుమతితో జీ+2 నిర్మాణం:**

ఆరెగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇదే స్థలంలోని 3, 4, 5 ప్లాట్లలో 200 చదరపు అడుగుల విస్తీర్ణంలో నివాస భవనానికి 2022 నవంబరులో దరఖాస్తు చేసుకున్నారు. అప్పటి పురపాలక కమిషనర్ కె. నర్సింహారెడ్డి 191.8 చ.అడుగుల విస్తీర్ణంలో జీ+1 నిర్మాణానికి మూడేళ్ల గడువుతో అనుమతి ఇచ్చారు. అయితే, సదరు దరఖాస్తుదారు ఇటీవల స్థానిక పురపాలక కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అనుమతి గడువు ముగిసిన తర్వాత, ఆయన నిబంధనలకు విరుద్ధంగా కాలువ బఫర్ జోన్‌లో 200 చ.అడుగులకు బదులు 500లకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ+2 భవనాన్ని నిర్మిస్తున్నట్లు భాజపా నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై గత నెలలోనే జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేసినా పనులు మాత్రం ఆగలేదు. అక్రమ నిర్మాణం వల్ల వరద నీరు వెనక్కి తన్ని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఎమ్మెల్యేకు వినతిపత్రం:**

నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తున్న ఈ భవనాన్ని అడ్డుకోవాలని కోరుతూ భాజపా స్థానిక కౌన్సిలర్ బుడ్డ సురేష్ మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో ఊర చెరువు వరద నీరు ఇళ్లను ముంచెత్తినప్పుడు మీరే స్వయంగా పరిశీలించి అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశించారని ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. దీనిపై తక్షణమే విచారణ జరిపించి, అక్రమ నిర్మాణాన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టటం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్ధతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది.



# గాడితప్పతున్న పార్లమెంట్ సమావేశాలు!

కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది. గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్ధతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుం టోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్దంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్÷-కే చెల్లింది. అమెరికా -భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపోస్షల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదిరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే-వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్-ఇండియా యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా-భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక-తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వు అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్ధతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాల్బ బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదిరింపులకు లొగివుంటే ఎప్పుడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే..ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదు.



# పవన్ కు ఫుల్ పవర్స్...

పవన్ కళ్యాణ్ కు బిజెపి పెద్ద బాధ్యత అప్పజెప్పినట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిశారు. కీలక చర్చలు జరిపారు. అమిత్ షా కేవలం మంత్రి మాత్రమే కాదు. బిజెపి రాజకీయ వ్యూహకర్త. ఆపై బిజెపిలో ఆయన పాత్ర కీలకం. అయితే పవన్ ఢిల్లీ పర్యటనలకు ఎప్పుడూ దూరంగా ఉంటారు. అటువంటి పవన్ కళ్యాణ్ ను ఢిల్లీకి పిలిపించుకుని మరి కీలక బాధ్యతలు అప్పగించినట్లు ప్రచారం నడుస్తోంది. మరోవైపు రెండు నెలల్లో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో అక్కడ ఓటు శాతాన్ని పెంచుకుంది బిజెపి. సీట్ల పరంగా ఒక్క స్థానం రాకున్నా ఓట్లు మాత్రం గణనీయంగా పెరిగాయి. అందుకే ఈసారి అక్కడ పట్టు బిగించాలని బిజెపి చూస్తోంది. ఇప్పటికే పలని స్వామి నేతృత్వంలోని డీఎంకే ఎన్డీఏ లోకి వచ్చింది. దినకరన్ పార్టీ సైతం పొత్తుకు ముందుకు వచ్చింది. అయితే అనూహ్యంగా తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే 12 శాతం వరకు ఓట్లు సొంతం చేసుకుంటుందని సర్వేల్లో తేలుతోంది. అదంతా డిఎంకె కూటమి వ్యతిరేక ఓటు. అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండాలంటే విజయ్ ను ఎన్డీఏలోకి తేవాలని బిజెపి పెద్దలు భావించారు. ద్రవిడ సిద్ధాంతానికి వ్యతిరేకంగా బిజెపి ఉండడంతో.. తనకు రాజకీయంగా ఇబ్బంది తప్పదని విజయ్ భయపడుతున్నారు. అందుకే ఎన్డీఏలో చేరేందుకు ఇష్టపడడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో తమిళనాడులో బలమైన చరిష్మ కావాలి అంటే పవన్ అవసరం ఏర్పడింది బిజెపికి. పైగా అక్కడ తెలుగు వారి ప్రభావం ఎక్కువ. అందుకే పవన్ కళ్యాణ్ కు తమిళనాడు ఎన్నికల్లో ఎన్డీఏ ఇన్చార్జిగా నియమించాలని కేంద్ర పెద్దలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా తెలంగాణ ఎన్నికల్లో ప్రచారం.. తరువాత తమిళనాడు ఎన్డీఏ ఇన్చార్జిగా ప్రకటన ఉంటుందని ప్రచారం నడుస్తోంది. అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలిఅయితే పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత తెలంగాణ బిజెపి నేతలు కలిశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన మద్దతును కోరారు. మద్దతు ఇవ్వడమే కాదు బిజెపి తరఫున ప్రచారానికి కూడా పవన్ కళ్యాణ్ సిద్ధమని ప్రకటించారు.వాస్తవానికి తెలంగాణలో జనసేన పోటీ చేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు ప్రారంభించింది. అప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేశారు. రామ్ తాళ్లూరి నేతృత్వంలో కొత్త కమిటీల ఎంపిక ప్రక్రియ ప్రారంభం అయింది. అందులో కొత్త వారికి అవకాశం ఇచ్చి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో యువతకు టికెట్లు ఇవ్వడం ద్వారా పార్టీని బలోపేతం చేసుకోవాలన్న ఆలోచనకు వచ్చారు. ప్రజాబలం ఉండి ప్రధాన రాజకీయ పార్టీల తరఫున టికెట్లు దొరకని వారికి జనసేన టికెట్లు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పటికే ప్రధాన నగరాలతో పాటు పట్టణాల్లో జనసేన అభ్యర్థులు పోటీకి దిగారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ బిజెపికి మద్దతు తెలపడంతో ఆ రెండు పార్టీల మధ్య ఒక అవగాహన వచ్చే అవకాశం ఉంది.

# అఫెన్స్ మూడ్ లోకి కల్తీ నెయ్యి,...

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా ప్రకంపనలు సృష్టిస్తున్న కల్తీ నెయ్యి వ్యవహారం, అనూహ్యంగా అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు పునాది వేసింది. విపక్షాల విమర్శలు, సాంకేతిక అంశాల నడుమ కొంత డిఫెన్స్ ధోరణిలో ఉన్నట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఇప్పుడు ఎదురుదాడికి సిద్ధమయ్యాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఆధ్యాత్మిక భావోద్వేగ అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. ఆరంభంలో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి, ఇప్పుడు పూర్తిస్థాయి అప్రమత్తతతో విపక్షాలకు చెక్ పెట్టేందుకు సిద్ధమైంది.కల్తీ నెయ్యి అంశంలో సిట్ విచారణ, సుప్రీంకోర్టు వ్యాఖ్యలు, సీబీఐ ప్రమేయం వంటి అంశాలను అస్త్రాలుగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి నిర్ణయించింది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని గ్రహించిన కూటమి నేతలు, గురువారం ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం ఒక కీలక మలుపు.వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కూడిన ఒక అంతర్గత సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో అత్యంత కీలకమైన భాగం. క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని నిర్ణయించాయి. సిట్ విచారణలో వెల్లడవుతున్న కీలక అంశాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకురావాలని, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని తీర్మానించాయి.ఈ అంశంలో పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దీనికి బీజేపీ జాతీయ స్థాయి మద్దతు కూడా తోడవడంతో, కూటమి మధ్య సైద్ధాంతిక సారూప్యత మరింత పెరిగింది. చంద్రబాబు అనుభవం, పవన్ కళ్యాణ్ భావోద్వేగ సందేశం, బీజేపీ జాతీయ అండదండలు కలగలిసి వైసీపీని రాజకీయంగా ఇరకాటంలోకి నెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.సాధారణంగా కూటమి ప్రభుత్వాల్లో పార్టీల మధ్య చిన్నపాటి భేదాభిప్రాయాలు సహజం. కానీ, ఈ నెయ్యి కల్తీ వ్యవహారం ఆ గ్యాప్‌ను పూడ్చేందుకు ఉపయోగపడింది.



## థియేటర్లు దద్దరిల్లేలా ఇంటర్వెల్ సీక్వెన్స్?

సినిమాకు ఇంటర్వెల్ బ్యాంగ్ చాలా కీలకం. ముఖ్యంగా కమర్షియల్ సినిమాకు సరైన ఇంటర్వెల్ పడితే, ఆడియన్‌కి సెకండాఫ్‌పై అమాంతం హైప్ పెరిగిపోతుంది. అదే లక్ష్యంతో ఇప్పుడు 'ఫౌజీ' సినిమా ఇంటర్వెల్ బ్యాంగ్‌ని ప్లాన్ చేశారు దర్శకుడు హను రాఘవపూడి. ఈ నెల 10 నుంచి హైదరాబాద్ శివార్లలో వేసిన 'ఆచార్య' సెట్‌లో 'ఫౌజీ'లోని అత్యంత కీలకమైన ఇంటర్వెల్ సీక్వెన్స్‌ని చిత్రీకరించబోతున్నారు. సినిమా మొత్తానికీ టర్నింగ్ పాయింట్‌లా ఈ యాక్షన్ సీక్వెన్స్ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. మరో విషయం ఏంటంటే.. ఈ ఎపిసోడ్ కోసం ముందు కొన్నిరోజులు యూనిట్‌తో రిహార్సల్స్ చేయించినట్టు వినికిడి.

కెమెరా యాంగిల్, ఫైట్ మూమెంట్, డైలాగ్ మూమెంట్, టోటల్ షాట్.. ఇలా ప్రతి విషయంపై క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయించి, పక్కాగా ఫైనల్ అయ్యాకే, సంతృప్తిగా రేపు సెట్‌కి వెళ్తున్నారట. ఒక్క ఎపిసోడ్ కోసం టీమ్ ఇంత కష్టపడుతున్నదంటే ఈ సీక్వెన్స్ ప్రాధాన్యత ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఎపిసోడ్‌లో ప్రభాస్‌కి ఇచ్చే ఎలివేషన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్-లక్ష్మణ్ నేతృత్వంలో రూపొందుతున్న ఈ సీక్వెన్స్ సినిమాకే హైలైట్ కానున్నదని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

## రవితేజ–శ్రీవిష్ణు మల్టీస్టారర్ పై క్రేజీ బజ్..

మాస్ మహారాజా రవితేజ మరియు కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు కాంబినేషన్‌లో ఒక క్రేజీ మల్టీస్టారర్ చిత్రం రూపుదిద్దుకోనున్నట్లు సినీ సర్కిల్స్‌లో గతకొద్ది రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాను దర్శకుడు హసిత్ గోలి డైరెక్ట్ చేయనున్నాడని.. త్వరలోనే ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. అయితే ఈ సినిమా కోసం ఓ ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను మేకర్స్ పరిశీలిస్తున్నారట. ఈ సినిమాకు 'వీరాధి వీరులంట' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ పరిశీలిస్తున్నారట. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ భారీ చిత్రాన్ని నిర్మించనున్నారు. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను రాబోయే సంక్రాంతి 2027 కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. మరి ఈ సినిమాపై అధికారిక ప్రకటన.. టైటిల్ పై క్లారిటీ ఎప్పుడు ఇస్తారో వేచి చూడాలి.



## అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

### ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది.

## ఈసారి రెట్టింపు వినోదం

అగ్ర హీరో వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో హిట్ మిషిన్ అనిల్ రావిపూడి ఓ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మాతగా, సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన సమర్పణలో, జీ స్టూడియోస్ సహ నిర్మాణంలో రూపొందున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి గ్రాండ్‌గా విడుదల కానున్నది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇటీవలే కల్యాణ్‌రామ్, ఇతర నటీనటులపై చిత్రీకరించిన ఓ పాటను చిత్రబృందం పూర్తి చేసింది. వీశీజఱవం

తాజాగా విక్టరీ వెంకటేశ్ ఈ సినిమా షూట్‌లో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. వెంకటేశ్, కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి ఈ సన్నివేశాల్లో పాల్గొటున్నారు. వెంకీ, కల్యాణ్‌రామ్ కాంబినేషన్ సన్నివేశాలు చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని, అనిల్ రావిపూడి ఈసారి రెట్టింపు వినోదాన్ని పంచనున్నారని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: జీవీ ప్రకాశ్ కుమార్.





## భాగ్యనగరంలో మెగా యాక్షన్

బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర హీరో చిరంజీవి, దర్శకుడు కేఎస్ రవీంద్ర(బాబీ) కాంబినేషన్‌లో సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'వీజు+ూ 158' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్-లక్ష్మణ్ నేతృత్వంలో భారీ పోరాట సన్నివేశాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలోని మేజర్ హైలైట్స్‌లో ఒకటిగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇచ్చే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి శక్తివంతంగా, డైనమిక్ అవతార్‌లో కనిపిస్తారని, మెగాస్టార్ ఈ పోరాట సన్నివేశాల్లో స్వయంగా పాల్గొంటూ సాహసోపేతమైన ఫీట్స్ చేస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా టైటిల్ టీజర్‌ని త్వరలోనే విడుదల చేయనున్నట్టు మేకర్స్ చెప్పారు. చిరంజీవి కూతురుగా అనస్వర రాజన్ నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: భాను-నందు, కథనం: కోన వెంకట్, కె.చక్రవర్తిరెడ్డి, కెమెరా: విజయ్ కార్తీక్ కన్నన్, సంగీతం: తమన్.